బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్

- గోల్నాక

కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా గుడిమల్కాపూర్ డివిజన్‌లో కేక్ కట్ చేసి బర్త్ డే వేడుకలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు రాములు, తిరుమలేశ్, శ్రీనివాస్, రంగారెడ్డి, దీపక్, జ్యోతి, మంజుల, పద్మ

- కార్వాన్ / మెహిదీపట్నం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోనె ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి తిలక్‌నగర్ పార్టీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి, బాటసారులకు స్వీట్లను పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎం.జనార్దన్, రాజు, శంకర్, అరుణ్, రవి, శ్రీను పాల్గొన్నారు.

- అంబర్‌పేట / కాచిగూడ

చిక్కడపల్లి : మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఠాగోపాల్

కేటీఆర్ జన్మదినం సందర్భంగా లింగంపల్లి పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్యకర్తలు

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

కాచిగూడ, జూలై 24: అలుపెరగని నాయకుడు, ప్రజా హృదయనేత, యువతకు స్ఫూర్తి ప్రదాత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ శిరీషాయాదవ్ ఆధ్వర్యంలో లింగంపల్లిలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి భారీ కేక్‌ను ఎమ్మెల్యే కట్‌చేసి, స్వీట్స్ పంచిపెట్టారు. కార్యక్రమంలో డాక్టర్ ఓం ప్రకాశ్‌యాదవ్, ఎర్ర భీష్మా, సునీల్‌బిడ్లాన్, దాత్రిక్ నాగేందర్‌బాబ్జి, కె.సదానంద్, మహేశ్‌కుమార్,బి.కృష్ణగౌడ్, పట్లూరి సతీశ్, శ్రీకాంత్‌ముదిరాజ్, బబ్లూసింగ్, అంటోని, బబ్బి, రవీందర్‌యాదవ్, శ్రీకాంత్, నర్సింహ, సమయ్ పాల్గొన్నారు.

చిక్కడపల్లి : మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, పుట్ట నవీన్, రాజు, వెంకటేశ్, ఎస్టీ ప్రేమ్, సంతోష్, దిటీ రామచందర్ , భాస్కర్,శ్రీనివాస్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో భాగస్వాములుకావాలని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్ ఆధ్వర్యంలో జవహర్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా ముఖ్యఅతిథిగా ముఠా జయసింహ హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. శ్రీకాంత్, పాశం రవి, గడ్డ మీది శ్రీనివాస్, హనుమంతు పాల్గొన్నారు.

దర్గాలో ప్రార్థనలు

మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బోలక్‌పూర్ డివిజన్‌లోని అఖిల్‌షా దర్గాలో బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జయసింహ ప్రార్థనలు చేశారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మహ్మద్ అలీ, శంకర్ గౌడ్, మక్బూల్ ,చాంద్ పాషా, కల్యాణ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

అన్నదానం..

మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా ముషీరాబాద్ రెయిన్ బో అనాథాశ్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ హాజరై ప్రారంభించడంతో పాటు వారితో కలిసి భోజనం చేశారు.

మెహిదీపట్నం : మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకున్నారు. నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్ మందులగూడ బంగారు మైసమ్మ ఆలయంలో ఆసిఫ్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చెన్నబత్ని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా పూజలు చేశారు. మెహిదీపట్నం లక్ష్మీనగర్ రింగ్‌రోడ్‌లో కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముత్యాల భాస్కర్, సత్యం, రాములు, పద్మ పాల్గొన్నారు.

అంబర్‌పేట : కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన బాగ్‌అంబర్‌పేట మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి

బంగారు మైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఆసిఫ్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చెన్నబత్ని లక్ష్మీనారాయణ



మెహిదీపట్నం లక్ష్మీనగర్ రింగ్‌రోడ్‌లో కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు రంగారెడ్డి, ముత్యాల భాస్కర్,సత్యం,పద్మ, రాములు

మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు సందర్భంగా పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు అశీశ్ కుమార్ యాదవ్ అసెంబ్లీ ఆవరణ లో మంత్రి కేటీఆర్‌ను కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

- అబిడ్స్

చిక్కడపల్లి : విద్యార్థులకు బుక్స్, పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ

ఎంఎస్ఎంఈ వర్క్‌షాప్..

ఎంఎస్ఎంఈ, వీజేఐటీ విభాగం ఇన్నోవేషన్స్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఫర్ కెరీర్ అవకాశాల పేరుతో నిర్వహించిన ఒక రోజు వర్క్‌షాప్‌లో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సాయిబాబా రెడ్డి, పద్మజ, డాక్టర్.కె.సి. చౌదరి, డాక్టర్, ఎం. రాజేంద్ర ప్రసాద్, తులసీ ప్రసాద్, డాక్టర్, వి.జి. శివ కుమార్, బి. శ్రీనివాసులు ఉన్నారు. - అబిడ్స్

అనుమాండ్ల భూమయ్యకు శ్రీ గణపతి సచ్చిదానంద ప్రశస్తి బిరుదు

తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య అనుమాండ్ల భూమయ్యకు దత్తపీఠం మైసూరు వారు శ్రీదత్త విజయానంద తీర్థ స్వామి వారి చేతుల మీదుగా మైసూరు దత్తపీఠం విశ్వవిద్యాలయంలో శ్రీ గణపతి సచ్చిదానంద ప్రశస్తి బిరుదును బహుకరించారు. భూమయ్య అనేక సాహితీ పురస్కారాలను అందుకున్నారు. కార్యక్రమంలో దత్తపీఠం విద్యాధికారి శ్రీ కుప్పా వెంకట కృష్ణమూర్తి కార్యక్రమంలో పాల్గొన్నారు.

- రవీంద్రభారతి

ఉద్యోగుల పోరాటాలు మరువలేనివి

సుల్తాన్‌బజార్, జూలై 24 : తెలంగాణ ఉద్యమ సాధనలో ఉద్యోగుల పోరాటాలు మరువలేనివని గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రియాజ్ అన్నారు. బుధవారం నాంపల్లి గృహకల్పలోని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో టీఎన్జీవో కేంద్ర సంఘానికి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన మారం జగదీశ్వర్, డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీను ఆయన కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్,ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామారావు,హైదరాబాద్ నగర శాఖ అధ్యక్షులు కే శ్రీకాంత్,టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యదర్శి ఎస్ విక్రమ్‌కుమార్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్, ధన్‌రాజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనాథ పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు జయసింహ

బోనాలకు రావాలని ఆహ్వానం

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో 28, 29 తేదీల్లో జరిగే మహంకాళి బోనాలకు రావాలని సేవా సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. సమితి ప్రధాన సలహాదారు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్‌గౌడ్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిశోర్ ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో ఉన్నారు. - అంబర్‌పేట

సబ్జీమండీలో బోనాలకు ఏర్పాట్లు

కార్వాన్, జూలై 24 : సబ్జీమండిలో ప్రతి ఏడాది లాగే బోనాలను ఘనంగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటటీ ప్రతినిధులు తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బోనాల ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు. గా ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్యాట నంద కిశోర్ మాట్లాడుతూ.. 28న అమ్మవారికి బోనాల సమర్పణ, తొట్టెల ఊరేగింపు, ఏనుగు అంబారీపై ఉత్సవ విగ్రహం ఊరేగింపు ఉంటుందన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేశ్, కట్టా నర్సింగ్ రావు, కట్టా శ్రీనివాస్, శ్యాం సుందర్, బుర్రా వేణు కుమార్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, మామిడి నర్సింగ్ రావు, వేణు ముదిరాజ్, అవినాశ్ పాల్గొన్నారు.

గోషామహల్‌లోని ఐదుగుళ్ల మహంకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవంలో పాల్గొన్న అధ్యక్షుడు డి. గోపాల్ జీ, జి.రఘులతో పాటు పూజారులు సత్యనారాయణ, సాయి కుమార్ పాల్గొన్నారు. - అబిడ్స్

గౌలిగూడలోని జంగిల్ విఠోభా ఆలయంలో వారం రోజుల నుంచి పూజలు నిర్వహించిన అనంతరం బుధవారం రథోత్సవంలో పాల్గొన్న ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు

- అబిడ్స్

నేడు గోల్కొండలో ఆరో బోనం

గోల్కొండ కోటపై వెలసిన జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో గురువారం ఆరోబోనం పూజ జరుగనున్న ది. భక్తులు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశామని ఈవో శ్రీనివాసరాజు తెలిపారు. ఇదిలా ఉండగా బుధవారం గోల్కొండకు భక్తులు వచ్చి బోనాలను జరుపుకున్నారు.

- మెహిదీపట్నం



అంబర్‌పేట మహంకాళి అమ్మవారి ఘటాన్ని గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్‌లో ఊరేగించారు. కాలనీ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్‌ముదిరాజ్, పుష్పలత దంపతులు ఘటానికి స్వాగతం పలికి పూజలు చేశారు.

- గోల్నాక

పండుగ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోండి

సమావేశంలో మాట్లాడుతున్న డీసీ మారుతీ దివాకర్

అంబర్‌పేట, జూలై 24 : బోనాల పండుగ సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డీసీ మారుతీ దివాకర్ అన్నారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, రెవెన్యూ, జలమండలి, పోలీసు, ట్రాఫిక్ పోలీసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని, లా అండ్ ఆర్డర్ పోలీసులు శాంతిభద్రత సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. డ్రైనేజీ లీకేజీలు లేకుండా జలమండలి అధికారులు , ప్యాచ్‌వర్క్స్ ఉంటే ఇంజనీరింగ్ అధికారులు మరమ్మతులు చేయాలన్నారు. మొత్తం 660 వీధి దీపాలు ఆయా దేవాలయాల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు డీసీ పేర్కొన్నారు.

పేదల సొమ్ము కార్పొరేట్ పాలు చేస్తున్న కేంద్రం

అభివాదం చేస్తున్న ఎర్ర సత్యనారాయణ, గుజ్జ కృష్ణ

అంబర్‌పేట, జూలై 24 : కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయి చూపడాన్ని నిరసిస్తు సీపీఎం ఆధ్వర్యంలో అంబర్‌పేట బతుకమ్మ కుంట లేబర్‌అడ్డా వద్ద బడ్జెట్ పత్రాలను తగులబెట్టారు. సీపీఎం నగర కార్యదర్శివర్గ సభ్యుడు మహేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తమ పదవులకు లాలూచీ పడ్డారే తప్పా రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కార్యక్రమంలో అంబర్‌పేట జోన్ కమిటీ నాయకులు జి.రాములు, బి.సుబ్బారావు, ధన్‌రాజ్ పాల్గొన్నారు.

చిక్కడపల్లి, జూలై 24 : కేంద్రం పేదల సొమ్ము కార్పొరేట్ పాలు చేస్తున్నదని పలువురు బీసీ నాయకులు మండిపడ్డారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి బడ్జెట్‌పై బీసీ మేధావులతో చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ మాట్లాడుతూ.. ప్రతీ రంగంలో బీసీ,ఎస్సీ,ఎస్టీలకు తీవ్రంగా అన్యాయం చస్తున్నారని ఆరోపించారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు పెద్దపీట వేయాలన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌లో చెప్పిన ప్రకారం బీసీలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమితి గ్రేటర్ హైదారాబాద్ అధ్యక్షుడు బండారు పద్మావతి, రాష్ట్ర అధికార ప్రతినిధి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ సామాజికవర్తే వి.జి.ఆర్. నారగోని, బీసీ రాజ్యాధికారి సమితి పాలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ శ్రీమాన్, మీడియా కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు అనికేత్, బిల్ల దీపిక, గోషిక స్వప్న, విజయ కుమారి, నిరుద్యోగ నాయకుడు మహిపాల్ యాదవ్, నాయకులు రంగుల శంకర్,శేఖర్ గౌడ్, పున్నమహేశ్ కుమార్ పాల్గొన్నారు.

బీసీల బడ్జెట్ 25 లక్షల కోట్లకు పెంచాలి

కాచిగూడ : కేంద్రం బీసీల బడ్జెట్ 25 లక్షల కోట్లకు పెంచాలని బీసీలకు రూ.3,300 కోట్లు కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. 80 కోట్ల మంది బీసీల మనోభావాలను కించపరిచిందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం అభినందన్ హోటల్‌లో బీసీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ.. మోదీ బీసీల వ్యతిరేకని ఈ బడ్జెట్‌లో తేటతెల్లమైందన్నారు. జి.మల్లేశ్‌యాదవ్, కోలా జనార్దన్, నీలం వెంకటేశ్, నందగోపాల్, అంజి, రామకృష్ణ, ప్రభంజన్ కుమార్ పాల్గొన్నారు.

వృద్ధుడు మృతి

కాచిగూడ, జూలై 24 : ఫుట్‌పాత్‌పై వృద్ధుడు మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకున్నది. కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు (75) పోస్టాఫీస్ ఫుట్‌పాత్‌పై అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడి ఒంటిపై గోధుమ రంగు ఫుల్ చొక్క, నలుపు ప్యాంట్ , ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 8712660542లో సంప్రదించాలని అడ్మిన్ ఎస్సై కోరారు.

యువతి అదృశ్యం



అబిడ్స్, జూలై 24 : ఓ యువతి అదృశ్యమైన ఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్‌హాట్‌కు చెందిన బిరాదర్ రాజ్‌కుమార్ కూతురు మాలాశ్రీ ఎస్.ఎస్.కె. కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నది. జూలై 23 నుంచి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు

సుల్తాన్‌బజార్, జూలై 24 : సైఫాబాద్ సైన్స్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీని ఏర్పాటు చేశామని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్ నాయక్ పేర్కొ న్నారు. బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్ మాసబ్ ట్యాంక్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం సతీశ్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. నవనీత, హాస్టల్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకట రమణ, అకాడమిక్ కో – ఆర్డినేటర్ డాక్టర్ మీనాక్షి, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ పల్లాటి నరేశ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.బాలకృష్ణలతో కలిసి యాంటి ర్యాగింగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో అన్ని విభాగాల ఇన్‌చార్జి హెచ్‌వోడీలు, కో – ఆర్డినేటర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు

అత్యవసర వైద్య సేవల సమయంలో స్పందించి ప్రాణాలను నిలబెట్టిన ఈఎంఆర్ఐ 108 సిబ్బందికి సంస్థ అధికారులు బుధవారం ఉత్తమ సేవల అవార్డులను ప్రదానం చేశారు. హైదరాబాద్ నగరంలో ఉత్తమ సేవలు అందించి మెహిదీపట్నంలో రోగి ప్రాణం కాపాడిన ఈఎంటీ సయ్యద్ ముక్తార్ అహ్మద్, ఫైలట్ అశోక్‌కు సంస్థ ప్రధాన నిర్వాహణ అధికారి ఎంఎ.ఖాలిద్ లైఫ్ సేవియర్ అవార్డులను అందించి అభినందించారు.

- మెహిదీపట్నం

బీఎస్ఎన్ఎల్‌కు పెరిగిన ఆదరణ

సుల్తాన్‌బజార్,జూలై 24 : భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ అతి తక్కువ ధరకే వినియోగదారులకు సేవలను అందిస్తుందని సీజీఎంటీ మురళి పేర్కొన్నారు. బుధవారం గౌలిగూడలోని బీఎస్ఎన్ఎల్ గౌలిగూడ ఏరియా ఆధ్వర్యంలో బీఎస్ఎన్ఎల్ సేవలను మరింత విస్తరించాయని వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు గాను గౌలిగూడ నుండి అబిడ్స్‌లోని బీఎస్ఎన్ఎల్ భవన్ వరకు ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని తొలుత గౌలిగూడలో డీజీఎం సెంట్రల్ వి రామానందం జెండా ఊపి ప్రారంభించారు

సన్మానం..

న్యాయవాదుల పరస్పర సహకార సంఘం డైరెక్టర్లకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా కోర్టుల డైరెక్టర్‌గా గెలుపొందిన తోర్నాల గిరిని బుధవారం నాంపల్లి కోర్టుకు చెందిన న్యాయవాదులు శాలువాతో సన్మానించారు. తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు బి.కొండారెడ్డి ఆధ్వర్యంలో నాంపల్లి కోర్టుల డైరెక్టర్ చింతల కృష్ణ శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు తిరుపతివర్మ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, న్యాయవాదులు మల్లేపల్లి శ్రీనివాస్, డి.అనంతరఘు ఆయనకు అభినందనలు తెలిపారు.

- నాంపల్లి కోర్టులు, (నమస్తే తెలంగాణ)

మహరాజ్‌గంజ్‌లో బోనాల సందర్భంగా చిందం అక్షర, తేజశ్విని అమ్మవారికి బోనాలు సమర్పించారు. – అబిడ్స్